## అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించాలి

■ జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష.. 'నమస్తే' కథనానికి స్పందన

వాజేడు, డిసెంబర్ 19 : మండలంలో పౌష్టికాహారం సరఫరా కాని, అయిపోయినా అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వెంకటాపురం సీడీపీవో ధనలక్ష్మిని జిల్లా సంక్షేమాధికారి శిరీష ఆదేశించారు. గురువారం 'నమస్తే తెలంగాణ'లో 'నిండుకున్న పౌష్టికాహారం' కథనానికి ఆమె స్పందించారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారి 'నమస్తే తెలంగాణ'తో ఫోన్‌లో మాట్లాడారు. కోరకల్, దుబ్బగూడెం, చంద్రుపట్ల-1 అంగన్‌వాడీ కేంద్రాల్లో పప్పు నిల్వ నిన్నటితో అయిపోయిందని, ధర్మవరం కేంద్రంలో నిల్వ ఉన్నందున అక్కడి నుంచి బదులుగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాలకు పప్పు పంపించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రెండు నెలలకోసారి పప్పు సరఫరా అవుతుందని, టీచర్లు గుర్తించి ముందుగానే ఇండెంట్ పెట్టేలా సూచనలు చేసినట్లు చెప్పారు. గుడ్లు నెలకు రెండు సార్లు సరఫరా అవుతున్నాయని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నిరంతరం అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించి తక్షణమే సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

## విద్యార్థులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి ఆర్థిక సాయం

ఏటూరునాగారం, డిసెంబర్ 19 : హర్యానాలో ఈనెల 25 నుంచి 31 వరకు జరిగే జాతీయ సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థులు గార రక్షిత, గార మైథిలికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు రూ.10వేల ఆర్థిక సాయం అందించినట్లు ఎంఈవో కొయ్యడ మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంఈవో కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా పాఠశాల నుంచి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

## పీజీ సీఆర్టీ పోస్టులకు దరఖాస్తులు

ఏటూరునాగారం/ వెంకటాపూర్/ ములుగు రూరల్/ వాజేడు/ మంగపేట, డిసెంబర్ 19 : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో తాత్కాలిక ఉపాధ్యాయులుగా పనిచేసేందుకు కాంట్రాక్టు పద్ధతిని అర్హులైన మహిళలకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రత్యేకాధికారులు అరుణ, జయవసంత లక్ష్మి, జీవనప్రియ, సూజాత, భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20,21 తేదీల్లో ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు పాఠశాలలో అందజేయాలన్నారు. వివరాలకు ఏటూరునాగారం 9381942209, ములుగు 8008618668, వాజేడు 9010117750, మంగపేట 9676012636 నంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.

## ఎద్దు దాడిలో జీపీ కార్మికుడు మృతి



సమ్మయ్య (ఫైల్)

మల్హర్, డిసెంబర్ 19 : ఎద్దు దాడిలో పంచాయతీ కార్మికుడు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. ఎడ్లపల్లి గ్రామానికి చెందిన గుర్రం సమ్మయ్య (60) గ్రామ పంచాయతీ మల్టీ గ్రామ వర్కర్ (ఎంపీడబ్లూ) పని చేస్తున్నాడు. పనిలో భాగంగా గురువారం గ్రామంలో సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డులో డంపు చేశాడు. పనులు ముగించుకొని ట్రాక్టర్ దిగి గ్రామ పంచాయతీలోకి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఎద్దు సమ్మయ్యపై దాడి చేసింది. దీంతో చాతిలో కొమ్ములు దిగడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19 : సింగరేణి డే సందర్భంగా భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో గురువారం సాయంత్రం మహిళలకు ముగ్గులు, దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. 96 మంది మహిళలు ముగ్గులు, దీపాలంకరణ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి మాట్లాడుతూ ఈ నెల 23న నిర్వహించనున్న సింగరేణి వేడుకల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రమణి వెంకట్రామిరెడ్డి, మాధవీప్రసాద్, సీహెచ్ రూప్సీ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. డీవైపీఎం జీ రాజు, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ తేదీ ప్రకారం క్రీడలకు హాజరు కావాలి

ములుగురూరల్, డిసెంబర్19 : సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా క్రీడాకారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విధానంగా తేదీల వారీగా హాజరు కావాలని జిల్లా స్పోర్ట్స్ అధికారి తుల రవి అన్నారు. గురువారం జాకారంలో క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖోఖో బాలికల విభాగంలో తాడ్వాయి ప్రథమ స్థానం, ఏటూరునాగారం ద్వితీయ స్థానం, ఖోఖో బాలుర విభాగంలో ఏటూరునాగారం ప్రథమ, ములుగు ద్వితీయ స్థానం, చెస్ విభాగంలో సబ్ జూనియర్ ప్రథమ స్థానంలో బండారుపల్లికి చెందిన తరుణ్‌తేజ, వెంకటాపూర్‌కు చెందిన శ్రావణ్‌కుమార్ ద్వితీయ, బాలికల విభాగంలో ఏటూరునాగారానికి చెందిన ప్రశాంతి ప్రథమ స్థానం, వాజేడుకు చెందిన హైమ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. నేడు బేస్ బాల్ నెట్‌బాల్, స్విమ్మింగ్, వాలీబాల్, 21న వాలీబాల్, 22న రెస్లింగ్, ఫుట్‌బాల్, సైక్లింగ్, జూడో, స్నూకర్ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Wanted Teachers to Teach Science from II to VII purely English Medium, Come with Resume. Timings 9.00am to 3.00pm, Kothur, HNK. Cell: 6305686228, 9393920935
NTW-7707

★Next V.V. Marketers we are hiring Marketing Executives for solar Company experience & Freshers can also apply Quali: Degree/IT/Diploma. Cont: 9618290901
NTW-15302

CHANGE OF NAME

I, MAHENDAR KARRA, S/o. Dasharatham Karra, Age: 45 Yrs. Occ: Agriculture, R/o. H.No. 2-111, Mulkapally Village, Mogullapally Mandal, Jayashankar Bhupalpally District. TS. Pin: 506366. I have changed my name MAHENDAR KARRA to KARRA MAHENDAR REDDY. should be considered for all Records & Transactions.
- KARRA MAHENDAR REDDY

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# అధ్వాన్నంగా గణపసముద్రం పంట కాల్వలు

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం, డిసెంబర్ 19 : యాసంగి సాగుకు రైతులు సిద్ధమవుతుండగా, మండలంలోని సాగునీటి కాల్వల పరిస్థితి అధ్వానంగా ఉందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గణపసముద్రం పంట కాలువలు సక్రమంగా లేకపోవటంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని, చెరువులో పుష్కలమైన సాగునీటి లభ్యత ఉన్నా నిర్వహణ లేకపోవటంతో పంటలకు నీరు అందడం కష్టతరంగా మారిందన్నారు. తాను గణపురం చెరువుని నిత్యం రిజర్వాయర్‌గా ఉంచాలని దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రామప్ప చెరువు నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని గణపురం చెరువుకు తీసుకువచ్చానన్నారు. ఇప్పటి వరకు కూడా గ్రావిటీ కెనాల్‌కు సంబంధించిన పనులు పూర్తి కాలేదన్నారు. గణపురం చెరువులోని నీరు ఖాళీ అవుతున్నదని, అది గృహ, తాగు అవసరాల కావచ్చని తెలిపారు. కానీ, యాసంగి నాట్లు వేస్తే చివరి సమయంలో సాగు నీటికి ఇబ్బంది అవుతుందని తక్షణమే రామప్ప, సమ్మక్క చెరువు నీటిని గణపురం చెరువుకు మళ్లింపునకు కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సింగరేణి కాలరీస్ విస్తరణలో భాగంగా ఓపెన్ కాస్ట్-3 పనులు ప్రారంభమయ్యాయని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొంత భూసేకరణ చేసి పరిహారం ఇచ్చినట్లు తెలిపారు. భూసేకరణ పూర్తయిన రోజు, ఇప్పుడున్న నాయకులు ఎకరాకు రూ 30 లక్షలు, గృహ అవసరాలకు రూ.9వేలు ఇప్పిస్తామని చెప్పారని, ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును ఉద్దేశించి అన్నారు. సింగరేణి అధికారులపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల బాంబుల శబ్దానికి ఎంతో చరిత్రాత్మక కట్టడం కోటగుళ్లు, రామప్ప దేవాలయాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రీన్ ట్రిబ్యునల్ వచ్చి బ్లాస్టింగ్ సమయంలో పరీక్షలు నిర్వహించాలని, సింగరేణి అధికారులను, కలెక్టర్లను కోరారన్నారు. కోటగుళ్ల అభివృద్ధికి నాటి కేంద్ర పర్యాటక మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు గండ్ర తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కోటగుళ్ల అభివృద్ధికి, రామప్ప దేవాలయానికి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోల జనార్దన్ ప్రథమ వర్ధంతిలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామిగౌడ్, డాక్టర్ గంజి జానయ్య, నాయకులు పేరాల దేవేందర్‌రావు, పెంచాల రవీందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

### ధాన్యానికి నిప్పుపెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

భూపాలపల్లి రూరల్ : ధాన్యం బస్తాలకు నిప్పుపెట్టిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి కాలిపోయిన వరి ధాన్యం బస్తాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. అనంతరం సీఐ నరేశ్‌కుమార్‌కు ఫోన్ ద్వారా వివరించారు. దారుణానికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. గండ్ర వెంట పీఏసీఎస్ డైరెక్టర్, ఐకేపీ ఇన్‌చార్జి, రైతులు ఉన్నారు.



కృష్ణకాలనీ : యోగా చేస్తున్న క్రీడాకారులు

## క్రీడలతో శారీరక దృఢత్వం : డీవైఎస్‌వో

గణపురం/ కృష్ణకాలనీ, డిసెంబర్ 19: క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు అన్నారు. గణపురం మండలం చెల్పూర్, భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియంలో సీఎం కప్ క్రీడల్లో భాగంగా జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు, రెజ్లింగ్, బాల్ బ్యాడ్మింటన్, కిక్ బాక్సింగ్, యోగా పోటీలు నిర్వహించగా డీవైఎస్‌వో రఘు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, సెక్రటరీ చాగంటి ఆనంద్, పేట టీఎస్ సెక్రటరీ గట్టి కొప్పుల సురేశ్, చెల్పూరు పాఠశాల హెచ్‌ఎం అశోక్, మాజీ సర్పంచ్ మధుసూదన్‌రావు, మాజీ ఎంపీపీ కావటి రజితా రవీందర్, మాజీ ఎంపీటీసీ మధుకర్, ఎంపీటీసీ మల్హాల్‌రావు, జీపీ కార్యదర్శి హరిచంద్రారెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు, సభ్యులు మమత, శ్రీలత, సరిత, జ్యోతి, యోగా క్రీడల కన్వీనర్ సూదం సాంబమూర్తి పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

ములుగురూరల్, డిసెంబర్ 19 : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీ వాసులు గురువారం ర్యాలీగా వచ్చి కలెక్టరేట్‌ను ముట్టడించారు. నినాదాలు చేస్తూ అక్కడే ధర్నా చేపట్టారు. వీరికి గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతిగౌడ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ బండారుపల్లి రోడ్డు ఫోర్‌లైన్ నిర్మాణ పనులు జరుగుతుండగా ప్రస్తుతం చేపడుతున్న సైడ్ డ్రైనేజీ పనులతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాలనీలో ఫీట్ ఎత్తులో ఉన్న సైడ్ డ్రైనేజీలోకి రోడ్డు వెంట నిర్మిస్తున్న 4 ఫీట్ల డ్రైనేజీని అనుసందానం చేయడం ఆపాలన్నారు. దీని కారణంగా కాలనీకి వరద నీరు భారీగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వర్షకాలంలో చిన్న మోరితోనే కాలనీలోకి వరద నీరు భారీగా వచ్చిందని, ఇప్పుడు ఆర్‌అండ్‌బీ రోడ్డు డ్రైనేజీని కలపడ వల్ల తాము నష్టపోయే అవకాశం ఉందన్నారు. అనంతరం వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో గోలి రాజిరెడ్డి, తడక సుధాకర్, వెల్పూరి సత్యనారాయణ, భరత్, నరేశ్, రమేశ్, శంకర్, రాజు, సంపత్, దయాకర్, ఇక్బాల్ పాల్గొన్నారు.



కాలనీ వాసుల ధర్నాకు మద్దతు తెలుపుతున్న గోవింద్‌నాయక్, భిక్షపతిగౌడ్

## నేను సచ్చినా దీక్ష విరమించను

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీందర్

కృష్ణకాలనీ, డిసెంబర్ 19 : తాము కోరిన ఐదు డిమాండ్లు నెరవేర్చే వరకు ఆమరణ నిరాహార దీక్ష విరమించేది లేదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ తెలిపారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఇండ్లు, ఉపాధి, భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సెంటర్‌లో రవీందర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష గురువారం నాటికి రెండో రోజుకు చేరింది. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్‌గౌడ్, సభ్యులు పెరుమల్లి తిరుపతి గౌడ్, కేవీ అశోక్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల శ్యామ్‌గౌడ్, గండి చిరంజీవిగౌడ్, జనగాం శ్రీనివాస్‌గౌడ్ సమ్మయ్యగౌడ్, చిర్ర రమేశ్‌గౌడ్, ప్రకాశ్‌గౌడ్, తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్, బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు క్యాతం మహేందర్, బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తుర్పాటి రజినీకాంత్ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో ధర్మ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా రీజియన్ ఇన్చార్జి పురెళ్ల విష్ణు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కండె రవి,చిట్యాల శ్రీనివాస్,శీలపాక నాగరాజ్ వివిధ మండలాల నాయకులు నౌల్ల అశోక్,కాడారి దేవేందర్ ,పుల్ల అశోక్,దాడ పాక శ్రీకృష్ణ,నేరేళ్ళ రమేష్,దూడ పాక రాజు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

ములుగురూరల్, డిసెంబర్ 19 : జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా బీఆర్ఎస్ అండగా ఉంటుందని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన జాకారం గ్రామానికి చెందిన కాలే సంపత్ అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. అలాగే పార్టీ మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అంకూస్ కుమారుడు రోడ్డు ప్రమాదానికి గురి కాగా అతడిని పరామర్శించారు. ఆయన వెంట జాకారం గ్రామ శాఖ అధ్యక్షుడు గండ్రత్ దామోదర్, మాజీ సర్పంచ్ దాసరి రమేశ్, మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అంకూస్, నాయకులు రాసమల్ల సురేందర్, రమేశ్, రాజు, వెంకన్న, రవీందర్, సాంబయ్య ఉన్నారు.

## నాల్గో రోజుకు చేరిన నిరాహార దీక్ష

వెంకటాపురం (నూగూరు), డిసెంబర్ 19 : తహసీల్ ఎదుట జీఎస్పీ ఆధ్వర్యంలో కొమురంభీమ్ కాలనీ వాసులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాల్గో రోజుకు చేరాయి. రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర మాట్లాడుతూ 20 ఏండ్ల నుంచి ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు 145 సెక్షన్ ఎలా వర్తిస్తుందని మండిపడ్డారు. నాలుగు రోజుల నుంచి దీక్షలు చేస్తున్నప్పటికీ ఆదివాసీల ఓట్లతో గెలిచిన ఆదివాసీ ఎమ్మెల్యేలు కూడా స్పందించకపోవడం బాధకరమన్నారు. ఆదివాసీలపై కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వ లక్ష్యమా అని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే వెంకటాపురం మండలకేంద్రం బంద్‌కు పిలుపు ఇస్తామని ఆయన హెచ్చరించారు. త్వరలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు వేయవద్దని ఆయన పిలుపునిచ్చారు.

## కేంద్ర కేబినెట్ నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

ములుగురూరల్/ గణపురం/ వాజేడు/ మంగపేట/ తాడ్వాయి, డిసెంబర్ 19 : ప్రధాన మంత్రి మోదీకి చిత్తశుద్ధి ఉంటే అమిత్‌షాను వెంటనే కేంద్ర కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేశ్, అంబేద్కర్ యువజన సంఘం గణపురం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కుమ్మరి రాంబాబు, మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య, ఏజన్సీ దళిత సంఘాల ఐక్యవేదికవేదిక అధ్యక్షుడు దుర్గం రమణయ్య గురువారం డిమాండ్ చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ బుధవారం పార్లమెంట్‌లో జెమిలి ఎన్నికల చర్చలో అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పార్లమెంట్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహ పాదాలపై పడి క్షమాపణ అడగాలని అన్నారు. లేకుంటే ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ప్రధాని మోదీ అంబేద్కర్ గొప్పతనాన్ని చెప్పడం కపట నాటమని, ఎప్పటికైనా బీజేపీ మనువాద పార్టీ అన్న విషయాన్ని దళితులు గమనించాలని అన్నారు. కార్యక్రమంలో గణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు తిక్క సంపత్, దూడపాక శ్రీనివాస్, చిలువేరు దయాకర్, మూల రఘు, శ్రీకాంత్, రామ్‌రెడ్డి, బండారు చంద్రయ్య, దానక నరసింహారావు, లంజపెల్లి నర్సయ్య, చల్లూరి లక్ష్మయ్య, భూపతి జనార్దన్, దాసరి కృష్ణ, కొత్తపేట శ్రీరాములు, రఘు, గాంధార్ల రమేశ్, కుమ్మరి శేషుబాబు పాల్గొన్నారు.



తాడ్వాయి: అంబేద్కర్ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

## సుమిత అయోధ్యకు కలెక్టర్ స్వాగతం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19: పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ సుమిత అయోధ్య జిల్లాకు రాగా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆమెకు మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబురావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు, పాస్ పోర్ట్ సేవలు, పింఛన్లు తదితర పోస్టల్ సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీతి ఆయోగ్ భూపాలపల్లి జిల్లాను ఆకాంక్షాత్మక జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో పోస్టల్ శాఖ నోడల్ అధికారిగా జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. పోస్టల్ శాఖ అందిస్తున్న ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్, సర్వీస్ డెలివరీపై దృష్టి సారించి ఈ ప్రాంతాల్లో సేవలు, సవాళ్లను అధ్యయనం చేసి, గుర్తించిన సమస్యలు పరిష్కరించి, జిల్లాలో సేవల విస్తరణను మెరుగుపరచడానికి వ్యూహాలను సూచించడం పర్యటన ఉద్దేశమన్నారు.

## ప్రజల దృష్టిని మరల్చేందుకే కాంగ్రెస్ డ్రామాలు

మహదేవపూర్, డిసెంబర్ 19 : ప్రజల దృష్టిని మరల్చేందుకే కాంగ్రెస్ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని బీఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే పలిమెలలో దక్కన్ కంపెనీకి భూముల రిజిస్ట్రేషన్ రద్దు చేసి కాస్తులో రైతుల పేర రిజిస్ట్రేషన్లు చేయించాలని డిమాండ్ చేశారు. 20 ఏండ్లుగా భూములు పోకుండా రైతుల పక్షాన నిలబడి కొట్లాడామని, పట్టాలు అయ్యేంత వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. త్వరలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నాయకత్వంలో కేసీఆర్, కేటీఆర్‌ను కలిసి రైతుల సమస్యలు వివరిస్తామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు.

## మహదేవపూర్ పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

### మల్టీజోన్ పరిధిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక

మహదేవపూర్, డిసెంబర్ 19 : మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. మల్టీజోన్ పరిధిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైందని హెచ్‌ఎం సరిత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించడమే ఈ గుర్తింపునకు కారణమన్నారు. విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చేందుకు డిజిటల్ తరగతులు, సైన్స్‌పై అవగాహన పెంచేందుకు శాస్త్రీయ విధానాలతో ప్రత్యేక విదాం భోదన చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయుడు మడక మధును పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట నిరవదిక దీక్ష

ములుగురూరల్, డిసెంబర్ 19 : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెకండ్ ఏఎన్‌ఎంలు 48 గంటల నిరవదిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించడంతో పాటు రాత పరీక్షలు లేకుండా ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించేంత వరకు నిరసన కార్యక్రమాలను చేపడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సాంబశివ, గఫూర్‌పాషా, రవిగౌడ్, రఘుపతి, ప్రవీణ్, రాజు, దేవేందర్, ఏఎన్‌ఎంలు సమ్మక్క, జమునరాణి, తిరుపతమ్మ, ఉషా, కల్పన పాల్గొన్నారు.



ములుగులో రాత్రి దీక్ష చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలు

## ఏక సభ్య కమిషన్ చైర్మన్‌కు వినతి

ములుగురూరల్/ ఏటూరునాగారం/ మహదేవపూర్, డిసెంబర్ 19 : ఎస్సీ వర్గీకరణ శాస్త్రబద్ధంగా చేపట్టాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఏక సభ్య కమిషన్ చైర్మన్ శమీమ్ అక్తర్‌కు షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు ఎనగందుల కొమురయ్య, నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కావేరి చిన్నికృష్ణ, ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ మహదేపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 59 షెడ్యూల్ కులాలను వారి వారి సంఖ్యను బట్టి రిజర్వేషన్ ఇవ్వాలని ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. ఎస్సీ కులంలో 59 కులాలకు సంబంధించిన ఉప కులానికి న్యాయం జరిగేలా ఎవరి వాట వారికి దక్కాలని, అందుకే ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఏయే కులాలు ఏయే స్థాయిలో ఉన్నాయో గుర్తించి వాటి ఆధారంగా వెనుకబాటు తనాన్ని గుర్తించాలని కోరారు. ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు గోదావరికి ఇరువైపులా గిరిజనులతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో పూర్వం నుంచి నివసిస్తున్న తమకు కూడా గిరిజనులకు ఏ చట్టాలైతే వర్తిస్తాయో తమకు కూడా వర్తింప చేయాలని కోరారు. వారి వెంట నాయకులు వెంకన్న, నల్లభూగ ధర్మయ్య, తూడిచర్ల దుర్గయ్య, జిల్లెల నాగరాజు, బేడ బుగడ జంగం నాయకులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

రేగొండ, డిసెంబర్ 19 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రేపాక గ్రామానికి చెందిన హరిబాబు, చిట్యాల మండలం కాల్వపల్లికి చెందిన సమ్మయ్య ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తుండగా లింగాల క్రాస్ వద్ద పట్టుకొని సీజ్ చేసి, యాజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి పథకానికి దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19 : ఉచిత కుట్టు మిషన్ యంత్రాలు అందజేసేందుకు అర్హులైన నిరుద్యోగ మైనార్టీ మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి టీ శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీఎంఎఫ్‌సీ ద్వారా జిల్లాలోని పేద, నిరుద్యోగ, అర్హత, శిక్షణ పొందిన మైనారిటీ మహిళలకు 'ఇందిరమ్మ మహిళా శక్తి' పథకం కింద ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ సంస్థల ద్వారా ఉచిత గృహ కుట్టు యంత్రాలను అందజేయనున్నట్లు చెప్పారు. కనీస విద్యార్హత 5వ తరగతి, 18 నుంచి 55 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న వారు trobmms.cgg.gov.in ద్వారా ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## మిట్టపల్లి నర్సయ్య ఆశయాలను కొనసాగిస్తాం

చిట్యాల, డిసెంబర్ 19 : సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ తండ్రి మిట్టపల్లి నర్సయ్య ఆశయాలను కొనసాగిస్తామని మిట్టపల్లి మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్ల సతీశ్‌కుమార్ అన్నారు. నర్సయ్య వర్ధంతి సందర్భంగా వారు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి డాక్టర్ వివేక్, హెడ్ నర్స్, సూపరింటెండెంట్ సరోజినీ, విజయకుమారి, మిట్టపల్లి మిత్ర మండలి సభ్యులు పుల్ల శైలందర్, మాసు రమేశ్, సదయ్య, పాల శంకర్, లడ్డునూరి ప్రభు (డీజే ), చింటు పాల్గొన్నారు.

## గని మేనేజర్‌కు సన్మానం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19 : కేటీకే -6 ఇంక్లైన్ గని మేనేజర్ రామ్ భరోస్ మహతో డిప్యూటీ జీఎంగా ప్రమోషన్‌పై వెళ్తున్న సందర్భంగా గురువారం ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచి సెక్రటరీ మోటపలుకుల రమేశ్ మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అలాగే ఏఐటీయూసీ గుర్తింపు పత్రం పొందిన తర్వాత పిట్ కమిటీ సోదరులను పిట్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గని మేనేజర్‌కు పరిచయం చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ సప్పు కృష్ణమూర్తి, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రాజన్న, అడిషనల్ ఫిట్ సెక్రటరీ గోవర్ధన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు రాంబాబు, గణేశ్, షిఫ్ట్ ఇన్‌చార్జిలు సిద్దయ్య, హనుమంతు, రాంబాబు, కనకయ్య, అసిస్టెంట్ షిఫ్ట్ ఇన్‌చార్జిలు మధుకర్, శ్రీనివాస్, ఈరు, సేఫ్టీ కమిటీ సభ్యులు నవీన్, చంద్రయ్య, శ్రీనివాస్, మైన్స్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, ధర్మరాజు, సురేశ్, అశోక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి

ములుగురూరల్, డిసెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గురువారం సమగ్ర శిక్షా ఉద్యోగులు పూలమాల వేసి వినతిపత్రం అందజేశారు. సమ్మె 10వ రోజు చేరుకున్న సందర్భంగా వారు శిబిరం నుంచి జాతీయ రహదారి మీదుగా ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్‌పాడ్యా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షుడు ఎండీ ఫిరోజ్, సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత, తిరుమల, ప్రవీణ్, చిరంజీవి, దేవేందర్, వెంకటేశ్వర్లు, నీలంబాబు, సుబ్బారెడ్డి, రజిత, అనిత పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

చిట్యాల, డిసెంబర్ 19 : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని గొర్రెలు, మేకల పెంపక దారుల సంఘం జిల్లా కార్యదర్శి గొర్రె అనిల్ యాదవ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాద్‌కు వెళ్తుండగా గొల్ల, కురుమలను పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి యాదవులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో సంఘం మండల అధ్యక్షుడు మర్రి నరేశ్‌యాదవ్, జిల్లా నాయకులు యాదండ్ల మహేశ్, మర్రి అశోక్, కొప్పుల రవీందర్ ఉన్నారు.

## ఎర్రగుంటపల్లె వాసికి జాతీయ కళారత్న అవార్డు

కాటారం, డిసెంబర్ 19 : కాటారం గ్రామ పంచాయతీ పరిధి ఎర్రగుంటపల్లె గ్రామానికి చెందిన గడ్డం నాగభూషణం జాతీయ కళారత్న అవార్డు అందుకున్నారు. న్యూఢిల్లీలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ సదస్సులో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న పలువురిని గుర్తించి జాతీయ పురస్కారాలను బీఎస్‌ఏ నిర్వాహకులు అందజేశారు. ఇందులో భాగంగా ఎర్రగుంటపల్లికి చెందిన నాగభూషణం జాతీయ స్థాయి కళారత్న అవార్డును బీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 19 : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట 12 రోజులుగా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తుండగా వినయ్ కుమార్ వారికి మద్దతు తెలిపారు. సమగ్ర శిక్షాలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శనిగరపు సుమన్, బొట్ల సురేందర్, వేల్పుగొండ హరీశ్, సమగ్ర శిక్షా ఉద్యోగులు తోకల వేణు, ఎండీ చాంద్‌పాషా, కే రాజయ్య, సీహెచ్ సునీత, చంద్రకళ, నిర్మల, నరేశ్ పాల్గొన్నారు.

## మాల ఐక్యవేదిక నాయకుల ముందస్తు అరెస్టు

వెంకటాపూర్/ ములుగు రూరల్/ భూపాలపల్లి రూరల్/ టేకుమట్ల, డిసెంబర్ 19 : మాల, మాల ఉపకులాల నాయకులు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన మాలల ఐక్యవేదిక జిల్లా కో కన్వీనర్ జనగాం రవి, వెంకటాపూర్‌కు చెందిన కుక్కల నారాయణ, లక్ష్మీదేవిపేటకు చెందిన పత్తిరి దశరథం, నర్సాపూర్‌కు చెందిన జూకంటి రాజమొగిలి, మాల మహానాడు ములుగు జిల్లా కోఆర్డినేటర్ గుండాల రఘు, శ్యామ్, బోగం కుమారస్వామి, మాదారి భద్రయ్య, పుర్రి స్వరూప, ఏబీసీడీ వర్గీకరణ వ్యతిరేక సమితి భూపాలపల్లి పట్టణ, జిల్లా నాయకులైన జోగుల సమ్మయ్య, పొనగంటి కొమురయ్య, పొనగంటి వెంకటేష్, పనికెల శివక్రిష్ణ, పృధ్వీ, అశోక్, టేకుమట్ల మాలమహానాడు నాయకులు బందెల నరేశ్, కొండ్ర ఓదెలు, రమేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలను వర్గీకరణ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి అరెస్టులు చేయడం సరికాదన్నారు.

## వాతావరణ మార్పుతో రైతుల్లో ఆందోళన

మంగపేట, డిసెంబర్ 19 : మండలవ్యాప్తంగా గురువారం సాయంత్రం వాతావరణంలో మార్పులు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మల్లూరు, శనగకుంట, కొత్తమల్లూరు, పూరేడుపల్లి, బోరునర్సాపురం తదితర గ్రామాల్లో స్వల్ప వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబోసుకున్న రైతులు టార్పాలిన్ షీట్లు, పరదాలు కప్పుకున్నారు. ధాన్యం అమ్మకాల సమయంలో వానలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.